పరీక్షలంటే భయం వద్దు

శాయంపేట : పరీక్షలంటే విద్యార్థులు ఎలాంటి భయం పెట్టుకోవద్దని ప్రముఖ సైకియాట్రిస్ట్ ప్రహసిత్ అన్నారు. శాయంపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సోమవారం పరీక్షల ఒత్తిడి, నివారణ మార్గాలపై ప్రిన్సిపాల్ కోటేశ్ అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని సూచించారు. భావోద్వేగాలు అదుపులో ఉంచుకోవడానికి బ్రీతింగ్ టెక్నిక్స్ చెప్పారు. ఎవరైనా ఒత్తిడికి గురైనట్లు అనిపిస్తే 14416 నంబర్‌లో సంప్రదించాలన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ మల్లేశం, సీతారాంనాయక్ పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో పేకాటరాయుళ్లు

శాయంపేట, డిసెంబర్ 30 : గుట్టుచప్పుడు కాకుండా పేకాడుతున్న వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మాందారిపేట శివారులో పేకాడుతున్నట్లు వచ్చిన సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం దాడులు చేసినట్లు తెలిసింది. ఇద్దరిని అదుపులోకి తీసుకొని నగదు, ప్లేకార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు వ్యక్తులు పరారైనట్లు సమాచారం.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 38మందికి జరిమానా

సుబేదారి, డిసెంబర్ 30 : హనుమకొండ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం డ్రంక్ అండ్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లో పట్టుబడిన 35మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డి తెలిపారు. అలాగే గుండ్లసింగారానికి చెందిన మాలోత్ వీరయ్య, మాలోతు రవి, ఆత్మకూరు మండలం అక్కంపేటకు చెందిన మాదాసి శ్రవణ్, జమ్మికుంటకు చెందిన మాదాసి రాజు కమ్యూనిటీ సర్వీస్ చేయడానికి హనుమకొండ మున్సిపల్ సర్కిల్ ఇన్‌చార్జి వద్దకు పంపించామని పేర్కొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియచేయునది ఏమనగా, నా క్లయింట్ అయిన శ్రీమతి కర్ర పద్మ భర్త: కీ.శే. సుధాకర్ రెడ్డి, నివాసము: ఇ.నెం. 1-16, దమ్మక్కపేట, హంజరాబాద్, కరీంనగర్ జిల్లా వారు మెడికవర్ హస్పటల్ ఎదురు సందు రోడ్, హంటర్ రోడ్, హనుమకొండ జిల్లా ఓపన్ ప్లాట్ నెం.3, సర్వేనెం. 176, 177 లో విస్తీర్ణంలో 275.61 గజములు డాక్యుమెంట్ నెం. 2775/2020 (బుక్ 84/1988, 1404/ 1969) గల దాని యజమానులైన శ్రీ పల్లెపాటి వెంకటేశ్వర్ రావు, తండ్రి కీ.శే. రంగారావు, నివాసం: ఇ.నెం. 1-8-417, బాలసముద్రం, హనుమకొండ జిల్లా గారి ప్లాటుకు అగ్రిమెంట్ హోల్డర్ అయిన విశాల్ భంగ్, తండ్రి: రాంధిలాస్ భంగ్, నివాసము ఇ.నెం.80/బి , రాంకీ విల్లా, వరంగల్ సిటీ మరియు జిల్లా గారి నుండి కొనుగోలు చేయుటకు విక్రయ అగ్రిమెంట్ ఏర్పరుచుకొని, కొంత మొత్తం బయానాగా ఇవ్వడమైనది. కావున ఇట్టి ఆస్తి అనగా ఈ దిగువ చూపిన షెడ్యూల్ దాబాలాగల ఆస్తి విషయమై ఎవ్వరికి ఏలాంటి అక్షేపణలు, క్లయిములు మరియు అభ్యంతరములూగాని ఉన్నచో తగిన సాక్షాధారములతో వారం (7) రోజుల లోపు ఈ దిగువ అడ్రసుకు తెలియజేయగలరు. లేనిపో ఇందు షెడ్యులు దాబాల ఆస్తిపై ఎవరికి ఏలాంటి అక్షేపణలు, క్లయిములు మరియు. అభ్యంతరములు లేవని తలచి మిగత రూపాయలు చెల్లించి నా క్లయింట్ రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు
షెడ్యూలు ఓపన్ ప్లాట్ నెం. 3, సర్వేనెం. 176, 177లో విస్తీర్ణం 275.61 చ.గజములు, మెడికవర్ హస్పటల్ ఎదురు సందు రోడ్, హంటర్ రోడ్, హనుమకొండ జిల్లా హద్దులు: తూర్పు: వై.మంజుల అండ్ ఆదర్స్ ఇ.నెం.23-6-132 పడమర: 30 ఫీట్ల రోడ్ ఉత్తరం; ఎర్రం నాగరాజు ఇ.నెం. 23-6-131/2/1 ప్లాట్ నెం.2 దక్షణం; కడవేరు అనూష ఇ.నెం. 23-6-131/2/1/ఎ/1 ప్లాట్ నెం.4.
తేది.30.12 2024
సం/- (సి.హెచ్.మల్లా రెడ్డి) న్యాయవాది
ఇంటి నం. 1-7-1266, అడ్వకేట్స్ కాలనీ,
హన్మకొండ సెల్: 9849747180.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్ఇడి సిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338992-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

గ్రీవెన్స్ అర్జీలను త్వరగా పరిష్కరించాలి

- వివిధ సమస్యలపై 140 విజ్ఞప్తులు
- స్వీకరించిన కలెక్టర్ ప్రావీణ్య

విజ్ఞప్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, డిసెంబర్ 30 : గ్రీవెన్స్ అర్జీలను పెండింగ్ లేకుండా త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజలు తమ సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. వివిధ సమస్యలపై 140కి పైగా విజ్ఞప్తులు వచ్చినట్లు కలెక్టరేట్ అధికారులు తెలిపారు. వీటిలో రెవెన్యూ శాఖ, జీడబ్ల్యూఎంసీ, డబుల్ బెడ్‌రూం, ఎంజీఎం దవాఖానకు సంబంధించి ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో డీఆర్వో వైవీ గణేశ్, ఆర్డీవోలు రమేశ్ రాథోడ్, నారాయణ, డీఆర్డీవో మేన శ్రీను, డీఎంహెచ్‌వో అప్పయ్య పాల్గొన్నారు.

కొడుకు పట్టించుకోవడం లేదు.. న్యాయం చేయండి..

- దంపతులు సల్వాది కురివి-కనుకమ్మ

'జీవన చరమాంకంలో ఉన్నాం.. మాకు న్యాయం చేయండి.. మమ్ములను కన్నకొడుకు పట్టించుకోకపోవడం లేదు.' అంటూ వృద్ధ దంపతులు కలెక్టర్ ప్రావీణ్య ముందు కన్నీటి పర్యంతమయ్యారు. నగరంలోని గుడిబండల్ ఇందిరానగర్‌కు చెందిన సల్వాది కురివి(84), కనుకమ్మ (75)కు కొడుకు బాబూరావుతో పాటు నలుగురు కుమార్తెలు ఉన్నారు. అందరికీ వివాహాలయ్యాయి. కుమారుడు ఆర్టీసీలో ఉద్యోగం చేస్తున్నాడు. కురివి 50 సంవత్సరాలు కర్రకోత మిషన్‌లో పనిచేశాడు. గుడిబండల్ ప్రాంతంలో తమ తాతాల నుంచి వచ్చిన రూ. 50లక్షల విలువైన 150 గజాల్లో కట్టిన ఇంటిని కుమారుడికి ఇచ్చి ఇందిరానగర్‌లో ఆ దంపతులు ఉంటున్నారు. చిన్న కిరాణాషాపు నడిపించడంతో పాటు కురివికి వచ్చే పింఛన్‌తో జీవిస్తున్నారు. ఐదు సంవత్సరాల క్రితం కనుకమ్మకు కిడ్నీ సమస్య వచ్చింది. అప్పటి నుంచి బిడ్డలు అండగా నిలుస్తూ ఆస్పత్రులో చూపించారు. కురివి కూడా అనారోగ్యానికి గురయ్యాడు. ఇద్దరూ కిరాణా షాపు నడిపించే పరిస్థితి లేదు. కనకమ్మకు ప్రతి నెలా మందులకు సుమారు రూ. 7వేలకు పైగా ఖర్చు అవుతున్నాయి. అయితే కుమారుడు బుక్కెడు అన్నం పెట్టడం లేదని, కనీసం మందులకు కూడా డబ్బులు ఇవ్వక పోవడంతో అక్టోబర్ నెలలో కలెక్టర్‌కు మొర పెట్టుకున్నారు. కలెక్టర్ ఆదేశాలతో అప్పటి ఆర్డీవో ఆర్‌డీవో వృద్ధ దంపతుల కుమారుడితో మాట్లాడి ప్రతి నెలా రూ. 10వేలు ఇప్పించేటట్లు ఒప్పందం చేశారు. ఒప్పుకున్న డబ్బులు ఇవ్వడం లేదని కలెక్టర్‌కు విన్నవించగా, కుమారుడిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అక్రమ నిర్మాణం తొలగించాలి..

- స్నేహనగర్ కాలనీ వాసులు

హనుమకొండ స్నేహనగర్ కాలనీలో మాస్టర్ ప్లాన్ రోడ్డుపై అక్రమ నిర్మాణాన్ని వెంటనే తొలిగించాలని కాలనీ వాసులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసారు. కోర్టు తీర్పు ప్రకారం మాస్టర్ ప్లాన్ నిబంధనల మేరకు ఆర్‌సీ (ఎన్ఐటీ) కేయూసీ రోడ్డును స్నేహనగర్‌ను కలిపే రోడ్డును అభివృద్ధి చేసి సుమారు 20 కాలనీల ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

అక్రమ పట్టా రద్దు చేయాలి..

- రాజు, కొండపర్తి, ఐనవోలు మండలం

ఐనవోలు మండలం కొండపర్తి గ్రామంలోని 194 సర్వే నంబర్‌లో ఉన్న ఎకరం ఎక్సెస్ భూమిని గత తహసీల్దార్ చేసిన అక్రమ పట్టాను రద్దు చేయాలని కట్కూరి రాజు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఇప్పటికే సుమారు 30 సార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మొరపెట్టుకున్నాడు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరారు.

విధుల్లో కొత్త జూనియర్ అసిస్టెంట్లు..

గ్రూప్ –4 పరీక్ష ద్వారా ఎంపికైన జూనియర్ అసిస్టెంట్లు గ్రీవెన్స్ విధులు నిర్వర్తించారు. 34 మందిని రెవెన్యూ శాఖకు ప్రభుత్వం కేటాయించగా 32 మంది జాయినింగ్ రిపోర్టు ఇచ్చారు. వీరిలో 11 మందిని కలెక్టరేట్‌కు, హనుమకొండ ఆర్‌డీవో ఆఫీసుకు నలుగురు, పరకాల ఆర్డీవో ఆఫీసుకు నలుగురు, తొమ్మిది తహసీల్దార్ కార్యాలయాలకు ఒక్కొక్కరి చొప్పున 9 మంది, ఎల్ఆర్ఏటీ కోర్టుకు ఇద్దరిని కేటాయించారు. కాగా, కలెక్టరేట్‌కు కేటాయించిన 11 మంది జూనియర్ అసిస్టెంట్లు గ్రీవెన్స్ అర్జీలను అప్‌లోడో చేస్తూ రసీదులు అందజేశారు.

ఎగుమతులు చేసేందుకు వసతులు కల్పిస్తాం

హనుమకొండ : జిల్లా నుంచి ఎక్కువ ఉత్పత్తులను ఎగుమతి చేసేందుకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఎగుమతి చేసే ఉత్పత్తుల పరిమాణంపై నివేదిక సమర్పించాలన్నారు. ఎగుమతి చేసేందుకు అవకాశం ఉన్న ఇతర ఉత్పత్తుల వివరాలను నివేదికలో పొందుపర్చాలని సూచించారు. పత్తి, మిర్చి, ధాన్యం పండించే రైతులకు అవగాహన కల్పించి నాణ్యమైన ఉత్పత్తులను ఎగుమతి చేసేందుకు ప్రోత్సహించాలన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఉపసంచాలకులు డీజీఎఫ్ శైలజ, ఎల్‌డీఎం శ్రీనివాస్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షుడు చక్రధర్‌రెడ్డి పాల్గొన్నారు.

మార్చిలోగా లక్ష్యాలను పూర్తి చేయాలి..

ఉపాధి హామీ పథకం ద్వారా మార్చిలోగా ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఉపాధిహామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, చేయూత పింఛన్లపై ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, ఈసీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఉపాధి కూలీలకు సంబంధించి ఇచ్చిన 2,44,600 పనిదినాల లక్ష్యాలు, వర్క్‌ప్లాన్‌గా ఇచ్చిన ఎంసీసీ, డీసీసీ పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు. మహిళా శక్తి ఉపాధి భరోసా కింద పశువుల పాకలు, కోళ్ల ఫారాలు, ఎస్సీ, ఎస్టీల భూములు అభివృద్ధి చేయాలన్నారు. అలాగే పొలం బాట కింద వ్యవసాయ భూముల వద్దకు వెళ్లేందుకు రోడ్లు, కల్వర్టులు నిర్మించాలని, వన మహోత్సవంలో భాగంగా 114 ఎకరాల్లో పండ్ల తోటలు పెంచాలని, జల నిధి గల్లీ కంట్రోల్ పనులు, చెక్ డ్యాంలు, ఫాంపాండ్స్, ఊట కుంటలు, నీటి సంరక్షణ పనులు, వ్యవసాయ బావులు, ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు మండలాల్లోని నర్సరీలను విధిగా పర్యవేక్షించి వంద శాతం మొక్కలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి పథకం ద్వారా 14 జీపీలు, 10 అంగన్‌వాడీ కేంద్రాలు, 12 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులను మార్చిలోగా పూర్తి చేయాలని పీఆర్ ఈఈని ఆదేశించారు. పోస్టాఫీసుల ద్వారా పంచాయతీ కార్యదర్శి బయోమెట్రిక్ అథెంటికేషన్ ద్వారా పంపిణీ చేస్తున్న పింఛన్లు 5 శాతం దాటొద్దన్నారు. పతి నెలా వృద్ధాప్య పింఛన్లు తీసుకుంటూ మరణించిన వారి వివరాలను చేయూత పింఛన్ల వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేసి వారి స్పౌస్ వివరాలతో పింఛన్‌కు సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలన్నారు. రీ వెరిఫికేషన్, పెండింగ్ గ్రీవెన్స్, కొత్త అప్లికేషన్లు, ఈకేవైసీ క్లియరెన్స్ పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీసీవో విద్యాలత, డీఆర్డీవో మేన శ్రీను పాల్గొన్నారు.

చివరి దశకు అధికారుల ఇళ్ల నిర్మాణం..

జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న అధికారులు నివాస గృహాల నిర్మాణం చివరి దశకు చేరుకున్నది. వీటి నిర్మాణ బాధ్యతలు ఆర్‌అండ్‌బీకి అప్పగించారు. అర్ అండ్ బీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు రూ. 11కోట్లతో కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలకు విడివిడిగా ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఇంటిగ్రేటేడ్ కలెక్టరేట్ల సముదాయాలను నిర్మించిన గత ప్రభుత్వం జిల్లా అధికారుల నివాస గృహాల నిర్మాణ పనులూ ప్రారంభించింది. కలెక్టర్, అదనపు కలెక్టర్లకు వేర్వేరుగా ఇళ్లు నిర్మిస్తున్నారు. జిల్లా అధికారులకు సంబంధించి రెండు బ్లాకులుగా విభజించి జీ ప్లస్ వన్ విధానంలో మొత్తం 8 నిర్మిస్తున్నారు. కలెక్టర్ ఇంటి నిర్మాణం పూర్తికాగా, మిగిలినవి చివరి దశలో ఉన్నాయి. కలెక్టర్ మూడు నెలల క్రితం (దసరా పండగకు ముందు) కొత్త ఇంట్లోకి వెళ్లినట్లు సమాచారం. ఇప్పటి వరకు ఉన్న కలెక్టర్ ఇంటిని కుడాకు అప్పగించి హెరిటేజ్ భవనంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిసింది.

కలెక్టర్‌ను కలిసిన రక్తదాత సాత్విక

యూత్ రెడ్ క్రాస్ వలంటీర్ ఈవీ సాత్విక తలసేమియా పిల్లల కోసం తన పుట్టినరోజు సందర్భంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్‌లో 10వ సారి రక్తదానం చేశారు. అనంతరం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయ ఆవరణలో బందోబస్తు ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్, సీఐ రాజగోపాల్, ఈవో నాగేశ్వర్‌రావు

ఎట్టకేలకు బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన

ఐనవోలు, డిసెంబర్ 30 : ఐనవోలు మల్లికార్జునస్వామి జాతర బ్రహోత్సవాల బందోబస్తు ఏర్పాట్లను ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ పరిశీలించారు. జాతర బ్రహోత్సవాలు సమీపిస్తున్న తరుణంలో సోమవారం ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, పర్వతగిరి సీఐ రాజగోపాల్‌తో కలిసి బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. క్యూలైన్లు, ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ తదితర అంశాలపై ఆరా తీశారు. ఆయన వెంట ఎస్సై పస్తం శ్రీనివాస్ ఉన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు

హనుమకొండ, డిసెంబర్ 30 : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో సోమవారం స్టాల్ ఏర్పాటు చేశారు. మహిళా సంఘాల ప్రతినిధులు తయారు చేసిన కాటన్ దుస్తులు, బ్యాగులు, పచ్చళ్లు విక్రయించేందుకు ఏర్పాటు చేసిన స్టాల్‌ను డీఆర్వో వైవీ గణేశ్, జడ్పీ సీఈవో విద్యాలత, అధికారులు సందర్శించారు. మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మెప్మా అధికారి రజితారాణి పాల్గొన్నారు.

జూడోలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

మడికొండ, డిసెంబర్ 30 : మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల విద్యార్థినులు జూడో పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ దాసరి ఉమామహేశ్వరి తెలిపారు. డిసెంబర్ 27 నుంచి 30వరకు కరీంనగర్‌లో నిర్వహించిన తెలంగాణ స్టేట్ మీట్ సీఎం కప్‌లో 24 మంది విద్యార్థినులు పాల్గొనగా 12 మంది పతకాలను కైవసం చేసుకున్నట్లు చెప్పారు. అక్షిత బంగారు పతకం, సీహెచ్ హిమవర్ధిని, డీ కీర్తి, సీహెచ్ చరిష్మా, బీ స్పందన, వీ కావ్య వెండి పతకాలు, కే కృప, వీ సాయిప్రీతి, పీ సాయి రశ్మిత, కే సహజ, జీ తేజశ్రీ, బీ నక్షత్ర, కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులతో పాటు నాగరాజు, పీడీ పద్మ, పీఈటీ సరితను అభినందించారు.

షైన్ పాఠశాలలో మాక్ ఎన్నికలు

ఓటు హక్కు వినియోగించుకున్న విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం

హనుమకొండ, డిసెంబర్ 30 : హనుమకొండలోని షైన్ పాఠశాలలో సోమవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఎన్నికల ప్రచారం చేశారు. ఓటు చాలా విలువైందని, దాన్ని అముకోవద్దని, ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. ఎన్నికల ప్రచారం అనంతరం మాక్ ఎన్నికలు నిర్వహించగా, విద్యార్థులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ముఖ్య అతిగా హాజరైన షైన్ విద్యా సంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా కేంద్ర, రాష్ట్ర రాజకీయాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్ మూగల రమ, ప్రిన్సిపాల్ ప్రగతిరెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, డిసెంబర్ 30 : హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా మంగళవారం యాదవనగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని పాలజెండా, బుద్ధభవన్, కుమార్‌పల్లి ప్రాంతాల్లో ఉదయం 9.30నుంచి 10.30గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నామని, ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న దామోదర్‌రెడ్డి

హనుమకొండ, డిసెంబర్ 30 : విశ్రాంత ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి కోరారు. అఖిల భారత పెన్షన్ డే సందర్భంగా సోమవారం హనుమకొండలోని పెన్షనర్ల కార్యాలయంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొండూరు గోపాల్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. నగదు రహిత వైద్యం అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఆర్‌లను వెంటనే విడుదల చేయాలని, పీఆర్‌సీ ప్రకటించాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిలువేరు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వృద్ధాప్యంతో ఇబ్బందులు పడుతున్న పెన్షనర్ల సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, యూనిట్ కార్యదర్శులు, అధ్యక్షులు కందుల సంజీవరెడ్డి, ఎండీ నిజాముద్దీన్, సాంబయ్య, ఆగయ్య, రవీందర్, బాబురావు, మల్లారెడ్డి మాట్లాడారు. ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, ఏటీవోలు శ్రీనివాసరెడ్డి, అన్వర్ హుస్సేన్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇవ్వొద్దు

ఆత్మకూరు, డిసెంబర్ 30 : సమాజంలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు, కుల వివక్షత రోజు రోజుకూ పెరిగిపోతున్నదని ఎస్సీ, ఎస్టీ కేసుల్లో నిందితులకు స్టేషన్ బెయిల్ ఇవ్వొద్దని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేశ్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని నాగయ్యపల్లిలో పంచాయతీ కార్యదర్శి సునీల్‌కుమార్ అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవం నిర్వహించి, ప్రజలకు హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, సీఐ సంతోశ్‌కుమార్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని, దళితులపై వివక్షత చూపితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జినుక అశోక్, గిన్నారపు భాస్కర్, మాదాసి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణించాలి

నడికూడ, డిసెంబర్ 30 : మండలంలోని హైస్కూల్లో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఎంఈవో హనుమంతరావు మాట్లాడుతూ.. బాలలికలు సమానమే అని, విద్యతో జీవితంలో అనేక అవకాశాలు ఉంటాయని తెలిపారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ క్లస్టర్ కోఆర్డినేటర్ బోగి శ్రీలత, పల్లె దామోదర్ మాట్లాడుతూ.. ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు.

జడ్పీఎస్ఎస్‌లో 'సంస్కార వికాస శిక్షణ'

ధర్మసాగర్, డిసెంబర్ 30 : విద్యతో పాటు ఉన్నత వ్యక్తిత్వాన్ని అలవర్చుకోవాలని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యుడు కజారపుర్ దామోదర్ అన్నారు. సోమవారం మండంలోని నారాయణగిరి జడ్పీఎస్ఎస్ పాఠశాలలో సంస్కార వికాస శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సీడబ్ల్యూసీ కమిటీ సభ్యుడు యుగేంధర్, హెచ్ఎం, ఇన్‌చార్జి ఎంఈవో భూక్యా రాంధన్, మలహల్‌రావు, లక్ష్మి పాల్గొన్నారు.

సంఘంతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యం

కాజీపేట, డిసెంబర్ 30 : పరపతి సంఘాలతోనే ఆర్థికాభివృద్ధి సాధించొచ్చని పీఏసీఎస్ డైరెక్టర్ కాయిత రాజ్‌కుమార్ యాదవ్ అన్నారు. కాజీపేట పట్టణం సోమిడిలో యాదవ కుల సేవా సంఘం వార్షిక సమావేశం సోమవారం సంఘం అధ్యక్షుడు బాలరాజు యాదవ్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో కాయిత పరశురాములు యాదవ్, బోయిని పెద్ద రాజ్‌కుమార్, సకినాల మల్లయ్య, వేణుగోపాల్, చిన్న రాజ్‌కుమార్, యాదగిరి, రాజు, సమ్మయ్య పాల్గొన్నారు.

డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజ్ ఆఫ్ తెలంగాణ పథకంపై సమీక్ష

హనుమకొండ, డిసెంబర్ 30 : సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజ్ ఆఫ్ తెలంగాణ పథకంపై జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్ వివరించారు. డీఆర్‌డీఏ మేన శ్రీను పాల్గొన్నారు.

ఇద్దరు ఎస్సైల బదిలీ

సుబేదారి, డిసెంబర్ 30 : వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఇద్దరు ఎస్సైలను బదిలీ చేస్తూ సోమవారం పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. ధర్మసాగర్‌లో పనిచేస్తున్న నర్సింహారావు సీసీఆర్‌బీకి, ఐటీ కోర్‌లో పనిచేస్తున్న రాజ్‌కుమార్ మడికొండకు బదిలీ అయ్యారు.

పోటీలతో సృజనాత్మకత పెంపు

కాజీపేట, డిసెంబర్ 30 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు పోటీలు దోహదపడుతాయని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అన్నారు. కాజీపేటలోని ప్రభుత్వ ఉన్నత (బాలికల) పాఠశాలలో సోమిడి, మడికొండ పాఠశాలలకు చెందిన 9,10 వ తరగతి విద్యార్థులకు ఉల్లాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించి, ట్రస్ట్ వరంగల్ కో ఆర్డినేటర్ నరేందర్ రూ.వెయ్యి చొప్పున ప్రతిభా స్కాలర్‌షిప్ అందజేశారు. ఈ ఏడాది పదో తరగతి